# ఖైరతాబాద్
నియోజకవర్గం

**ప్రజల మాట ప్రగతి బాట**

5

నమస్తే తెలంగాణ
గురువారం 2 నవంబర్ 2023

ntnews.com







బంజారాహిల్స్ డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళాసంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, చిత్రంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

# సంక్షేమ పథకాల్లో మహిళలకే పెద్దపీట

**మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , ఎమ్మెల్యే దానం**

బంజారాహిల్స్,నవంబర్ 1: బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మహిళల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కారణంగా వారందరి మద్దతుతో మరోసారి సీఎం కేసీఆర్ సీఎంగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, బూత్ కమిటీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యుల సమావేశంలో గ్రేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తే పేదల కోసం అందజేయనున్న పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్,డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి లాంటి పథకాలను మహిళల పేరుతోనే ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుందన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడంతో పాటు ఎన్నికల తర్వాత సౌభాగ్య లక్ష్మి పథకం కింద మహిళలకు రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నామన్నారు. రూ.15లక్షల ఆరోగ్యబీమా, రూ.5లక్షల జీవితబీమా, రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించడం జరిగిందన్నారు. అనేక పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవడం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో మరోసారి ఖైరతాబాద్ నియోజకవర్గంలో గెలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంజారాహిల్స్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నాసర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మార్షల్ ఆర్ట్ చాంపియన్ షిప్ పోటీల్లో పతకాల పంట

ఖైరతాబాద్, నవంబర్ 1 : కెనడాలోని కాల్గరీలో గత నెల 16 నుంచి 22 వరకు జరిగిన ప్రపంచ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన క్రీడాకారులు పతకాల పంట పండించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బంగారు పతకం విజేత భూపతి రాజు అన్మిష్ వర్మ వివరాలు వెల్లడించారు. ఈ పోటీల్లో భారతదేశం నుంచి ఎనిమిది మంది క్రీడాకారులు ప్రాతి నిధ్యం వహించగా, తాను కెప్టెన్‌గా వ్యవహరించానన్నారు. ఇందులో ఒక బంగారం, రెండు రజతం, ఐదు కాంస్య పతకాలు సాధించామన్నారు. పురుషుల మైనస్ 80 కేజీల విభాగంలో తనకు బంగారు పతకం వరించిందన్నారు. అలాగే వెస్ట్ మారేడ్‌పల్లికి చెందిన ఇంటర్ విద్యార్థిని భవ్య టీన్ విభాగంలో కాంస్యం, ఓల్డ్ అల్వాల్‌కు చెందిన బీకాం రెండో సంవత్సరం చదువుతున్న ఎం.అక్షర 18 ప్లస్ 55 కేజీల విభాగంలో కాంస్యం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న అర్షద్ శ్రీవాస్తవ జూనియర్ 50 కేజీ విభాగంలో కాంస్య పతకాలు సాధించారు. ఒలంపిక్ పోటీల్లో భారతదేశం తరపున అత్యధిక పతకాలు సాధించాలన్నది తమ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో భారతదేశ టీమ్ వైద్యులు డాక్టర్ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



పతకాలతో మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు


**PUBLIC NOTICE**

The general public is hereby informed that my clients **MOHAMMED IQBAL ANSARI S/O. Mr. WALI MOHAMMED ANSARI** R/o. Hyderabad has entered into an agreement of sale with **KHAN ZAKHIR ALI @ KHAN ZAKIR ALI S/O. Mr. BASITH ALI** Age: 57 years, NRI, staying at USA rep by his GPA holder Mohammed Meherban Akhtar Hussain Siddiq S/o. Akhtar Jamalie aged about: 45 years, R/o. Hyderabad for purchasing **Flat No. 109SB,** H.No. 10-5-6, South Block-B, First Floor, admeasuring **1317** Sq.feets, Car Parking **Slot. 109 (112 Sq.Feet)** with undivided share of land 45 Sq.Yards in **MY HOME GLORY APARTMENT,** beside Khaja Mansion, Masab tank, **Hyderabad** and paid substantial part of sale consideration. If any person or institution has any right, objection or claim over above property they can contact the under signed with in 7 days with proof or else My clients will proceed and finalize the sale transaction there after no objection or claim will be entertained.

**Sd/- M. Srinivas Rao Gupta,** Advocate
H.No. 11-6-648, Opp Criminal Courts, Nampally, Hyderabad. Phone: 9346444418

**BEFORE THE HON'BLE DISTRICT CONSUMER REDRESSAL COMMISSION, RANGA REDDY DIST COURTS, AT: NRT NAGAR, HYDERABAD**
C.C.NO. 236 of 2023

Between:
D.Srinivas & Others ...Complainants
And
Ch. Prasada Rao & Others ...Oppisite Parties

**NOTICE**

To,
Ch.Prasada Rao, S/o. Subba Rao, aged 54 years, Occ: Business/Builder,R/o. 8-3-833/248/301, Kamalapuri Colony,Khairatabad, Hyderabad-73. Ph: 9849951122.
Respected Sir,
Please take Notice that the Complainants have filed the above said C.C.No. 236 of 2023 against You-Builder/Developer & Others for Non-Allotment of Car Parking Slots to the Flat Owners of Sri Venkata Nandaiah Estates, H.No. 11-7-20/1, Sy. No.2, ward no. 11, Block No.7, Cherukuthota Colony, Bommangandi, Gayatri Nagar, Saroornagar Village & Mandal, R.R. Dist along with others amounting to deficiency of Service as Developer/Builder, The Said case is pending before the Hon;ble District Consumer Redressal Commission, Ranga Reddy Dist Courts, At: Ntr Nagar, Hyderabad. the notices sent to you were returned by you as per the postal endorsement. Hence, the Hon'ble Commission has ordered substituted service of notice by way of Paper Publication. Therefore, You are here by directed to appear before the Hon'ble Commission either in person or through duly authorized pleader on 10-11-2023 at 10.30 a.m. without fail as otherwise the case will be heard and decided in accordance with law in your absence.
" BY ORDER OF THE COURT"
Hyderabad, Date: 30-10-2023

**Sd/- CH. SRINIVAS, M. SEETHA DEVI,**
Adocates, Ph: 9347181264
# H.No. 23-75, SBI Colony, Netaji Nagar, Gaddiannaram, Hyderabad-60
Counsels for the Complainants


## 4న కరీంనగర్‌లో ప్రజా గర్జన బహిరంగ సభ

ఖైరతాబాద్, నవంబర్ 1 : తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సంయుక్తాధ్వర్యంలో ఈ నెల 4న కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ ప్రజా గర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సభకు సంబంధించిన కరపత్రాలను ఎంబీసీ డీఎన్‌టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్ పూసల, ఉప్పర సగర సంఘం రాష్ట్ర కార్యదర్శి వేముల భాస్కర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంధం రాములు మాట్లాడుతూ దళిత బంధు, రైతు బంధు, బీమా, రుణ మాఫీ, 24గంటల ఉచిత కరెంటు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు తదితర పథకాలతో రాష్ట్రాన్ని సుభిక్షం చేశారన్నారు. కేంద్రం హిందుత్వం పేరుతో దళిత, గిరిజనులపై దాడులు చేస్తున్నదని, బీజేపీ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఈ నెల 4న తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం నేతృత్వంలో ఈ సభ నిర్వహిస్తున్నామన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిపై దాడి హేయం

కంటోన్మెంట్, నవంబర్ 1: ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడి హేయమైన చర్య అని రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్, కంటోన్మెంట్ నియోజకవర్గ ఎన్నికల అదనపు ఇన్‌చార్జి గజ్జెల నాగేశ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు వస్తున్న ప్రజాదరణను తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాలు, రౌడీలను ప్రోత్సహిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడులకు దిగడం హేయమైన చర్య అన్నారు.

## యువకుడి ఆత్మహత్య

బంజారాహిల్స్,నవంబర్ 1: కొంతకాలంగా డిప్రెషన్‌తో బాధపడుతున్న యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఘటనా వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా చండూరు మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన గోవర్ధనాచారి(32) ఫిలింనగర్‌లోని మహాత్మాగాంధీనగర్‌లో ఒంటరిగా నివాసం ఉంటూ కింగ్‌కోఠిలోని ఓ జువెలరీ షాపులో పనిచేస్తున్నాడు. పెళ్లి కాకపోవడంతో పాటు ఒంటరి తనం ఎక్కువవడంతో ఇటీవల మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి తన గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న ఫిలింనగర్ పోలీసులు బుధవారం ఉదయం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు.

## తాను మరణిస్తూ....

ఖైరతాబాద్, నవంబర్ 1 : తాను మరణించినా....ఐదుగురికి జీవనదానం చేశారు రైతు మేడబోయిన పెంటయ్య (61). వనపర్తి జిల్లా బోనగిరి మన్నెవరపంపు ప్రాంతానికి చెందిన పెంటయ్య భార్య సుశీల, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. గత నెల 28న ఇంట్లో భోజనం చేసిన తరువాత ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు ఆయనను సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానలో చేర్పించగా, చికిత్స అందిస్తున్న వైద్యులు 31న బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు తెలిపారు. ఈ మేరకు కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టతను వివరించగా, అందుకు అంగీకరించారు. పెంటయ్య శరీరం నుంచి కాలేయం, రెండు మూత్రపిండాలు, కండ్లను సేకరించారు.



మేడబోయిన పెంటయ్య (ఫైల్)

## నిమ్స్ దవాఖానకు త్రిపుర గవర్నర్



త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డితో మాట్లాడుతున్న డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

సిటిబ్యూరో/ ఖైరతాబాద్, నవంబర్ 1 : పంజాగుట్ట నిమ్స్ దవాఖానలో వైద్య పరీక్షల కోసం బుధవారం త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి వచ్చారు. ఆస్పత్రిలోని వెల్‌నెస్ సెంటర్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప గవర్నర్‌కు వివరించారు. గతంలోనూ తాను ఇక్కడే వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకున్నట్లు ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. వారి వెంట కార్డియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్, డాక్టర్ సతీశ్ రావు ఉన్నారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం దారుణం



సోమాజిగూడలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ సంగీత

ఖైరతాబాద్, నవంబర్ 1 : దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ఖండిస్తూ సోమాజిగూడలో కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు వనం సంగీత యాదవ్ నేతృత్వంలో బీఆర్ఎస్ నేతలు ఖండించారు. ప్రజలు జాగ్రత్తగా ఉండి ఈ సారి కూడా బీఆర్ఎస్ పార్టీని మూడోసారి గెలిపించుకొని సంక్షేమ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎస్కే అహ్మద్, ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు, మాజీ కార్పొరేటర్ లక్ష్మీ నారాయణమ్మ, రజనీ, వనం శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## హత్యారాజకీయాలపై చర్యలు తీసుకోవాలి



షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేతలు

బంజారాహిల్స్,నవంబర్ 1: ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి హింసద్వారా ప్రత్యర్థి పార్టీలను భయాందోళనలకు గురిచేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న హత్యారాజకీయాలపై చర్యలు తీసుకోవాలంటూ ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు షేక్‌పేట మండల తహసీల్దార్ అనితారెడ్డికి ఫిర్యాదు చేశారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మీద దాడి ఘటన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల తరపున అధికారులకు ఫిర్యాదులు చేయాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ మేరకు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తరపున బీఆర్ఎస్ నేతలు మామిడి నర్సింగరావు తదితరులు బుధవారం షేక్‌పేట తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నగేష్‌సాగర్. అబ్దుల్ ఘనీ, సంపంగి కిరణ్, ఒర్సు శ్రీను, తాటి రాములు, విజయరావు పాల్గొన్నారు.

## కేంద్రం ఉపాధి అవకాశాలు కల్పించాలి

హిమాయత్‌నగర్,నవంబర్1: దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి భరోసా కల్పించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, డిమాండ్ చేశారు.బుధవారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాలక వర్గాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించడంతో యువత అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.